BHARATH SAMACHAR DIGITAL

23, నవంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

తోపుదుర్తి కుటుంబ వివాహ వేడుకలో మాజీ సీఎం జగన్



భారత్ సమాచార్, అనంతపురం జిల్లా: రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి కుటుంబం నిర్వహించిన వివాహ వేడుక పండగ వాతావరణంలో సాగింది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహానికి అతిథులు భారీగా హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య ఆకర్షణగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగన్ రావడంతో వేడుక ప్రాంగణం సందడిగా మారింది. అలాగే మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌తో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar